నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 05 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# ప్రజలకు సేవలు అందించడమే నా లక్ష్యం

## ప్రజా దర్బార్లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : ప్రజా ప్రయోజనాల కోసమే అనునిత్యం పోరాడుతానని ప్రజలకు సేవలు అందించడమే నా ముఖ్య ఉద్దేశమని ప్రజా దర్బార్లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించగా ప్రజల నుండి పలు వినతులను స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ కొన్ని సమస్యలు సత్వరమే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. మరికొన్నింటిని సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు .అనంతరం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కుల మతం పార్టీ తారతమ్యం చూడకుండా సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, వాటిలో భాగంగా ప్రజలు పలు 2లో










# జిల్లా అభివృద్ధి మీ చేతుల్లోనే

## కలెక్టర్‌ను కలిసిన పంతగాని
## మెరుగైన సేవలతో మంచిపేరు తేవాలి
## ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్దాం

అన్నమయ్య జిల్లాబ్యూరో, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా అభివృద్ధి మీ చేతుల్లోనే ఉందని, మెరుగైన పాలనను అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసి పని చేస్తే జిల్లాని అభివృద్ధి దిశగా నడిపించగలమని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ ను కోరారు. బుధవారం రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్ నందు కలెక్టర్ ను పంతగానీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్‌ను ఆయన సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ జిల్లా అయినా అభివృద్ధి పథంలో నడవాలన్నా, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు సమర్ధవంతంగా ప్రజలకు చేరాలన్న జిల్లా సర్వోన్నత అధికారి అయిన కలెక్టర్ పైనే ఎక్కువ బాధ్యత ఉంటుందని, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న శ్రీధర్ ఎంతో మంచి అధికారిగా పేరు గడించారని, ఆయన సారధ్యములో అన్నమయ్య జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని, అందుకు అధికారులతో పాటు నాయకులు కూడా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు.



## పుట్టెడు దుఃఖంలోనూ నేత్రదానం చేసిన వారందరు మహానుభావులే 5లో

# వరద బాధితులకు ఆర్థిక సహాయం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం వేముల మండలం చాగాలేరు గ్రామానికి చెందిన ఎస్సి సెల్ టీడీపీ నాయకుడు చంటిలి విజయవాడ వరద బాధితుల సహాయార్థం 20 వేల రూపాయల నగదును పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వరద బాధితులకు తన వంతు సహాయం గా ఆర్థిక సహాయం అందజేయడం మంచి విషయమని చంటిని అభినందిస్తూ, ఆపద సమయాలలో ప్రతి ఒక్కరిలోనూ సేవా తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మండల పరిశీలకుడు లిమారెడ్డి జోగిరెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10 ప్రచార వాహనాలను ప్రారంభించిన ఎల్ఐసి మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందర్రావు

### బీమా వారోత్సవాల సందర్భంగా మహిళా ఉద్యోగులకు పోటీలు




కడప అగ్రికల్చర్, మేజర్ న్యూస్ : ఎల్ఐసి గత ఆర్థిక సంవత్సరంలో 7 నూతన పాలసీలను ప్రారంభించిందని, ఇవి ప్రజల ఆదరణ బాగా చూరగొన్నాయని లిమార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్రావు అన్నారు. బీమా వారోత్సవాల మూడో రోజున ఆయన కడప పది ప్రచార వాహనాలు ప్రారంభించారు. డివిజన్ వ్యాప్తంగా ఎల్ఐసి పథకాలపై, సామాజిక రంగాల్లో పెట్టుబడులపై, ఏజెన్సీ అవకాశాలపై ప్రచారం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. జెండా ఊపి ఆయన ఈ వాహనాల్ని ప్రారంభించారు. మహిళా ఉద్యోగులకు వన్ మినిట్ ప్రోగ్రాం, మ్యూజికల్ చైర్స్, పాసింగ్ ద బాల్, పోటీలు నిర్వహించారు. లివన్ మినిట్ ప్రోగ్రాం లో అపర్ణ, సరళ, లక్ష్మి విజేతలుగా నిలిచారు. మ్యూజికల్ చైర్స్ లో వస్తుంధర, లీలా లక్ష్మీ, సరళ విజేతలుగా నిలిచారు. పాసింగ్ ద బాల్ ఈవెంట్లో లీలాలక్ష్మి , స్వరూప పాల్, శ్రీకృష్ణ విజేతలుగా నిలిచారు.

# ఇంక్రిమెంట్ల కోత ఉత్తర్వులను రద్దు చేయాలి

### ఆర్జేడికి యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి



కడప ఐటిఐ సర్కిల్ మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరు కాలేదనే కారణంగా జిల్లాలోని నలుగురు ప్రధానోపాధ్యాయులకు విధించిన ఇంక్రిమెంట్ల కోత ఉత్తర్వులను రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం కడపలోని పాఠశాల విద్య, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో ఆర్జేడి కె.శామ్యూల్ ను కలిసి ఇంక్రిమెంట్ల రద్దు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరు కాలేదని కారణంగా ఖాజీపేట మండలం, సి.కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.గాయత్రి భాయి, పెండ్లిమర్రి మండలం గంగనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.సావిత్రి దేవి, పులివెందుల రమణప్ప సత్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.చంద్రశేఖర రావు, వేంపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.నారాయణమ్మ లకు రెండు ఇంక్రిమెంట్లు శాశ్వతంగా రద్దు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంక్రిమెంట్ల కోతకు గురైన ప్రధానోపాధ్యాయులు అనారోగ్య కారణంగా విధులకు హాజరు కాలేకపోయారే తప్ప విధుల పట్ల నిర్లక్ష్యం ఎంత మాత్రం కాదన్నారు. ఎన్నికల విధులకు హాజరు కాలేదనే కారణంగా రెండు ఇంక్రిమెంట్ల ను శాశ్వతంగా రద్దు చేస్తూ తీవ్ర అభియోగాలకు విధించే శిక్షను విధించడం తగదన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి నలుగురు ప్రధానోపాధ్యాయులకు ఇంక్రిమెంట్లో కోత విధిస్తూ జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. అలాగే పాఠశాల విద్య పూర్వ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ కడప జిల్లా పర్యటన సందర్భంగా చిన్న చిన్న కారణాలతో వల్లూరు మండల విద్యాశాఖాధికారి లిల్లెమ్మ, వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఇంగ్లీషు ఉపాధ్యాయుడు డేవిడ్ కు నిలుపుదల చేసిన ఇంక్రిమెంట్లను సైతం పునరుద్ధరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు వై.రవి కుమార్ పాల్గొన్నారు.

## సింహరాజ్‌కు గడియారం సాహిత్య పురస్కారం



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : నెల్లూరుకు చెందిన ప్రముఖకవి, ప్రముఖ వైద్యులు సింహరాజ్ (డా.. శింగరాజు శ్రీరామకృష్ణ ప్రసాదరావు) 'మహాకవి' డా.. గడియారం వేంకట శేషశాస్త్రి 43వ సాహిత్య పురస్కారానికి ఎంపికయినట్లు రచన సాహిత్య వేదిక కార్యదర్శి డా? భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు. పురస్కార ప్రదాన సభ రచన సాహిత్య వేదిక మరియు గడియారం కుటుంబీకుల సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబరు 6వ తేదీన జరుగుతుందన్నారు. 1982 నుండి ప్రతి ఏటా రాష్ట్రస్థాయిలో కావ్యాలకు పోటీ నిర్వహించి ఎంపికైన కావ్యానికి బహూకరిస్తూ వస్తున్న ఈ అవార్డుకు 2024 సంవత్సరానికి సింహరాజ్ రచించిన 'శ్రీ శంభు భారతం' (ఛత్రపతి శంభాజీ పద్య ప్రబంధం) అనే చారిత్రక కావ్యం ఎంపికైనట్లు తెలిపారు. పురస్కార ప్రదాన సభలో సింహరాజ్‌కు అవార్డు, రూ.10,000/- నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పురస్కారం అందుకుంటున్న 'శ్రీ శంభు భారతం' తోపాటు 'పంచతంత్రంలో ప్రపంచతంత్రం' అనే పద్యానువాద గ్రంథాన్ని, 'ఆశుకవి సమ్రాట్టులు, అవధాన సార్వభౌములు శ్రీ కొప్పరపు సోదర కవుల చరిత్ర' అనే విమర్శ గ్రంథాన్ని వెలువరించారన్నారు.

## పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే ఇవ్వాలి: సిపిఎం



కలసపాడు: మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని సచివాలయాల పరిదిలో పనిచేసిన పారిశుధ్య కార్మికుల వేతనాలు ఇవ్వక పోవడంతో గత ఒక సంవత్సరము ఆరు నెలలుగా జీతాలు అందక పోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూన్నామని స్వచ్ఛభారత్ కార్మికులు అవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల శ్రమకు తగిన ఫలితం ఉంటుందనీ ఏంతో ఆసక్తితో విధులు నిర్వర్తిస్తున్నామని మా లాంటి నిరుపేదల చేతుల కష్టానికి తగిన ప్రతిఫలం ఆశించకుండా పనిచేసే మా పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పై ఉందని ఆశాభావం, వ్యక్తంచేశారు. ఇప్పటికైన ప్రభుత్వాధికారులు పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఎం నాయకులు. సగిలి గురవయ్య కోరారు.

## ప్రజలకు సేవలు అందించడమే నా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు వారి దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కార మార్గం చూపించడం జరిగిందని, ప్రజా ప్రయోజనాల కోసం తన ఇంటి తలుపు ఎప్పుడు తెరుచుకునే ఉంటాయని, ప్రజల కష్టనష్టాలు విచారించి వారి సమస్యల గురించి ప్రభుత్వానికి సిఫారసు చేసే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కోదండరామస్వామి మూడవ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు

### కన్నుల కనువిందుగా సీతారాముల కళ్యాణం





పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ పరిధిలోని నగరిగుట్ట సమీపాన కొలువై ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో బుధవారం మూడవ సంవత్సర వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కన్నుల కలివిందుగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ఆకు పూజ తదితర పూజా కార్యక్రమాల అనంతరం కోదండరామస్వామి ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు .అనంతరం ఉదయం 10 గంటలకు సీతారాముల కళ్యాణం కన్నుల కనువిందుగా సాంప్రదాయంగా శోభాయమానంగా అర్చకులు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని వీక్షించి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,ప్రతాపరెడ్డి, రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డిలు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన పురాతనమైన కోదండ రామస్వామి ఆలయ మూడవ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను స్వామివారి ఆశీస్సులతో అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు వాటిలో భాగంగా ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

Myself Gaddam Suddekar, Ucil id 35003, father name G.sivaramayya,dno 4-14-46-23, pulivendula, Kadapa, designation-General Foreman in Ucil,In my service Register my son mentioned as Gaddam Srinik Rakshan but in his birth certificate it is Gaddam.T.Srinik Rakshan,so please kindly refer my son as Gaddam. T.Srinik Rakshan in all records from now

## ఆత్మరక్షణ విద్యకు గురువు డాక్టర్ ఏ.ఆర్.సురేష్

### – తిరుపతిలో శ్రేష్ఠ గురు విశిష్ట పురస్కారం ప్రదానం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నేటి సమాజంలో ఆడ బిడ్డలపైన జరుగుతున్న అవమాన ఘటనల నుంచి ఆడబిడ్డలు రక్షించుకోవడానికి ఆత్మరక్షణ విద్య ఒక్కటే శరణ్యం అంటూ ఉచిత ఆత్మరక్షణ విద్య లో శిక్షణ ఇస్తూ తనకు ఉన్నతంలో పేదలకు సేవచేయడంలో పలువురి మన్ననలు పొందిన గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్ ఎన్నో ఉత్తమ పురస్కారాలకు అర్హుడని పలువురు కొనియాడారు. తిరుపతి వేదికగా రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డి.జి.రామమూర్తి, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తహ సున్నీసా బేగం సంయుక్త ఆధ్వర్యంలో మేక్ మై బేబి జీనియస్ స్కూల్లో నిర్వహించిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలల్లో ఉత్తమ గురువులకు శ్రేష్ఠ విశిష్ట పురస్కారాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ చేసిన సేవలకు తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య చేతులమీదుగా శ్రేష్ఠ విశిష్ట గురుపురస్కారంతో సన్మానించారు. వేలాదిమందికి ఆత్మరక్షణ విద్యలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం,మహిళ పోలీసులు, వార్డు, గ్రామ సచివాలయ పోలీసులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం,కరోనా సమయంలో చేసిన సేవ కార్యక్రమాలలో డాక్టర్ ఏ.ఆర్.సురేష్ చేసిన సేవలను కొనియాడుతూ తిరుపతి మండల విద్యాధికారి కె.బాలాజీ, చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సంగరాజు భాస్కర్‌రాజు, దర్శకుడు,మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ కొక్కంటి ఈశ్వరయ్య, వప్రసన్న భారతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్, జి.వీర శంకర్, డాక్టర్.డి.సి.నారాయణ స్వామి, సి.వి.గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో గురువుల పాత్ర గొప్పది

### ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులేనని ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక నీరుగట్టు వారి పల్లెలో గల సాయి విద్యానికేన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ముందు గా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆధ్వర్యంలో,సాయి విద్యానికేతన్ కరెస్పాండెంట్ మోడెం శ్రీనివాస రావు అధ్యక్షతన, ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ, అజ్ఞానాన్ని తొలగిస్తూ విజ్ఞానాన్ని పంచే గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి విద్య నేర్పిన గురువులను జీవితకాలం గుర్తుంచుకొని, గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని,నివాళులర్పిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో తల్లితండ్రులు తర్వాత పిల్లలపైన ప్రభావితం చూపేది ఉపాధ్యాయులేనన్నారు. ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావును పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులను శాలువ స్వీట్ బాక్సులు అందించి, గౌరవంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్.యం రెడ్డెప్ప, ఉపాధ్యాయులు లక్ష్మి, నౌజియా, చాముండి, శ్రీదేవి, ప్రవళిక, పుష్ప, హైమావతి, మంజుల, లలిత, బిలాల్, మూర్తి, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## టెక్నికల్ ఇంటర్వ్యూలలో నిపుణుల వ్యూహాలు దోహదపడుతాయి



కురబలకోట,మేజర్ న్యూస్ : మదన పల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు ప్రత్యేక ఉపన్యాసం కోడ్ క్రాకింగ్ : టెక్నికల్ ఇంటర్వ్యూల కోసం నిపుణుల వ్యూహా లపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వవిద్యార్థి రిసోర్స్ పర్సనుగా జె.పాల్ జోసెఫ్,ఏఐ అండ్ ఎం.ఎల్ ఇంజనీర్, అసెంచర్, బెంగళూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ డెవలప్మెంటుకు కోడింగ్ అవసరమన్నారు. అప్లికేషన్‌లు, వెబ్‌సైట్‌లు డేటాతో ఇంటరాక్ట్ అయ్యే,అల్గారిథమ్‌లను అమలు చేసే ఆటోమేటెడ్ టాస్క్‌లను నిర్వహించే ఇతర డిజిటల్ సాధనాలను రూపొందించడానికి కోడింగ్ ప్రోగ్రామర్ చాలా అవసరమని, ప్రతి ప్రోగ్రామరుకు కోడింగ్ ఇంప్లిమెంటేషన్ అవసరమని అన్నారు. సమాచార సాంకేతికతకు వెన్నెముకగా పరిగణించబడుతున్న కోడింగ్ వెబ్ అభివృద్ధి వివిధ సాంకేతిక పరిష్కారాలలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ప్రతి కంపెనీలోను ఐటీ నిపుణులకు కావలసిన ముఖ్య స్కిల్‌కోడింగ్ అని, విద్యార్థులు కోడింగుపై దృష్టి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి, గీత, వసుంధర పాల్గొన్నారు.

# ముగిసిన ఉరుసు మహోత్సవం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండల పరిధిలో జిల్లా సరిహద్దులో ఉన్న కుక్కల దొడ్డి ఉరుసు బుధవారంతో ఘనంగా ముగిసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ జహంగీర్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొన్ని సంవత్సరాలుగా కుక్కల దొడ్డి ఉరుసును దాతల సహకారంతో ఉరుసు ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమా నికి నిర్వాహకులు షేక్ అక్బర్ బాషా, కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో బుధ వారం ఉరుసును ఘనంగా నిర్వ హించి, వందలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని జహంగీర్ తెలిపారు. ఉత్సవానికి వెంకట గిరి, తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, రాజంపేట, నందలూరు ప్రాంతాల నుండి భారీగా భక్తులు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లెలో బిజెపి కార్యాలయం ప్రారంభం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల కేంద్రంలో చిన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆధ్వ ర్యంలో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీధర్ తెలుగు దేశం పార్టీ యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి బిజెపి కార్యాలయాన్ని ప్రారంభిం చారు అనంతరం బిజెపి యువ నాయకుడు చిన్ని రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపిలో ప్రధాని నరేంద్ర మోడీ అమీషా బిజెపి అధినాయకత్వం యువతన ప్రోత్సహిస్తుంటే రైల్వే కోడూర్ కొంతమంది బిజెపి నాయకులు మాత్రం యువతను పార్టీ కోసం కష్టపడే వారిని రాజకీయ ఎదుగుదల ఓర్చుకోలేక బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బిజెపి రాష్ట్ర నాయకులు నల్లారి కిరణ్ కుమార్ వస్తూ ఉంటే ప్రారంభోత్సవానికి రానీయకుండా రాజకీయ కుట్రతోనే అలసి వేసే ప్రయత్నం చేశారన్నారు 20 సంవత్సరా లుగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు చేస్తున్న అభివృద్ధి శూన్యం అన్నారు ఎర్రచం దనం అక్రమ రవాణా చేయడం తప్ప నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న పాపాన పోలేదన్నారు ఉమ్మడి కూటమి ప్రభుత్వం ముక్కా రూపానంద రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవడం ఉందని ఆకాంక్షిస్తున్నా మన్నారు రాజకీయంగా ఎంత ఆనక దక్కితే అంతలా ఎదిగి చూపిస్తానని సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో చిన్ రెడ్డి గోపాల్ రెడ్డి మైనార్టీ నాయకులు అక్బర్ బాషా పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదం ఒకరు మృతి



పీలేరు మేజర్ న్యూస్ ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటన పీలేరు నియోజకవర్గం పొంతల చెరువు క్రాస్ వద్ద చోటుచేసుకుంది. ఎస్సై బాలకృష్ణ చెప్పిన వివరాలు ప్రకారం పీలేరు నుంచి కలకడకు వెళుతున్న సుహేల్, జావిద్ హుస్సేన్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంలో కలకడ నుంచి చిత్తూరుకు వెళ్తున్న అబ్దుల్ ఈ ద్విచక్ర వాహనాలు పొంతలచెరువు క్రాస్ వద్ద ఢీకొనడంతో జాహిద్ హుస్సేన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సుహేల్ పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను హుటాహుటిన 108 వాహనంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## అన్నమయ్యను కరువు జిల్లాగా ప్రకటించాలి : రైతులు వినతి

పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రైతులు ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. ఈ జిల్లాలో రాజంపేట రాయచోటి మదనపల్లి మూడు డివిజన్లు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 31 మండలాలు ఉండగా సుమారు మూడు లక్షల ఎకరాలలో రైతులు వేరుశెనగ పంటను వేసుకున్నారు. గత సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా సకాలంలో వర్షాలు పడనందున వేరుశనగ పంట ఎండుతున్నది. మే నెలలో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు వర్షాలు అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ తెలపడంతో రైతులు సకాలంలో విత్తులు వేసుకున్నారు. తీవ్రమైన ఎండలు ఉండడంతో వేరుశనగ పంట ఎండుతున్నది. ఒక్కొక్క ఎకరాకు సుమారు 20 వేలు రైతులు పెట్టుబడి పెట్టారు. ఇతరుల వద్ద అప్పులు చేసి బంగారాన్ని తాకట్టు పెట్టి వ్యవసాయం చేశారు. వేరుశనగ పంట వేసి సుమారు 70 రోజులు అవుతున్నది. ఇక 30 రోజుల లోపల పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు పడకపోవడంతో 30శాతం కూడా పంట చేతికి అందని పరిస్థితి ఉన్నది. గత సంవత్సరం వలె వర్షపు నీటితో చెరువులు, బావులు కుంటలు బోరు బావులు నిండలేదు. భూగర్భ జలాలు అడుగంటాయి. కొన్ని ప్రాంతాలలో తాగునీటి కొరత ఏర్పడింది. మరో 20 శాతం రైతులు పాడి పశువులు కాపాడుకోవడానికి కసువును వేసు కున్నారు. ఆవులు పాలపై రైతులు ఆధారపడి ఉన్నారు. ఇప్పటికే రైతులు 90 శాతం అప్పుల ఊబిలో కూరుకుపోయారు, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈక్రాప్ నమోదు చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు పదివేల రూపాయల నష్ట పరిహారాన్ని ఇవ్వాలని రైతులు కోరుకుంటున్నారు. తూర్పు ప్రాంతంలో జలవిలయం ఏర్పడడంతో యుద్ధ ప్రాతిపదికపై ముఖ్యమంత్రి, అధికారులు చర్యలు తీసుకొనుచున్నారు. పడమటి ప్రాంతాలలోని రైతులు వలసలు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు.

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు




సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని ఎగువపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఏకలవ్య ఫౌండేషన్ షిరిడి సాయి ఎలక్ట్రికల్ వారి సహకారంతో విద్యార్థులకు "నీటి సమస్యలు–పరిష్కార మార్గాలు" ఈ అంశంపై వక్తృత్వపు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే చదువుతోపాటు సృజనాత్మక కార్య క్రమాల్లో, సంఘ సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ విద్యా వాహిని కోఆర్డినేటర్ వెంకట సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వరద బాధితులకు రిటైల్ అండ్ హెూల్సేల్ మెడికల్ షాప్స్ అండ

### – ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి పర్యవేక్షణలో మందులు సరఫరా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులకు తమవంతు సాయంగా మదనపల్లి ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి సూచనలతో అన్ని మెడికల్ షాప్స్ రిటైల్ అండ్ హెూల్సేల్ యాజమానులతో మాట్లాడి అన్ని మందులు సమాకూర్చే వరకు ఎంతో శ్రమించడంతో పాటు సేకరించిన మందులను భద్రంగా ప్యాక్ చేపించి ప్రత్యేక వాహనంలో సోమవారం మందులు పంపడం జరిగింది. వరదలు సమయంలో ప్రజల రోగాలు బారిన పడకుండ వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ఏంతో మంది దాతలు ముందుకొచ్చి ఉచితంగా మందులు అందించడం జరిగింది. ఈ సందర్బంగా ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల ప్రాణాలను కాపాడటం కోసం మానవత్వాన్ని చాటిన మదనపల్లి రిటైల్ అండ్ హెూల్సేల్ దుకాణదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీమాంధ్ర డ్రగ్స్ డీలర్స్ అండ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ మెడికల్స్ నిర్వాహకులు సత్యప్రసాద్ మాట్లాడుతూ వరదల సమయంలో బాధితులకు తాము సైతం అండగా నిలవడానికి అవకాశం కల్పించిన మదనపల్లి ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి కార్యాలయం సిబ్బంది హరినాథుకి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### సిద్దవటం, అట్లూరు పోలీస్ స్టేషన్లను ఎస్పీ ఆకస్మిక తనిఖీ



సిద్ధవటం, మేజర్ న్యూస్ జిల్లాలోని సిద్దవటం, అట్లూరు పోలీస్ స్టేషన్ లను బుధవారం జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లలోని రికార్డులను పరిశీలించారు. ఎస్.ఐలు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారుల నుండి పిటిషన్ తీసుకుని నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్దిష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కొత్తగా స్టేషన్లలో బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐలు ఫిర్యాదు దారుల పిటిషన్లను రిజిస్టర్ లో పరిశీలించి ఎలా పరిష్కరించాలో చూడాలని ఆదేశించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ల తో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం, డబ్బు ఎలా సంపాదిస్తున్నారో అడిగి తెలుసుకోవాలన్నారు. నేర సమీక్షా సమావేశంలో, తాము ఇచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి తెలియ చేయాలని ఆదేశించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ఒక రోజు పిటిక్ వర్క్ లో భాగంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. జిల్లా ఎస్.పి వెంట అదనపు ఎస్.పి జి.వెంకట రాముడు, ఒంటిమిట్ట సి.ఐ కృష్ణంరాజు నాయక్, సిద్దవటం ఎస్.ఐ వెంకట నాగ చిరంజీవి, అట్లూరు ఇంచార్జ్ ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలే ఆధారం

### – ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం స్థానిక చంద్ర కాలనీ నందు గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల కోరిక మేరకు వేడినీళ్ల కోసం సోలార్ ఏర్పాటు చేస్తామని, పిల్లలు ఆడుకోవడానికి పార్కు ఒకటి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తెదేపా యువ నాయకులు జునైద్ అక్బరి,షంషీర్, పురుషోత్తం, శ్రీనివాసులు నాయుడు, శివన్న, భూమి సీడ్స్ రమణ, వేమయ్య గౌడ్, శ్రీనివాసులురెడ్డి, రఘుపతినాయుడు, కుమార్ గౌడ్, తరుణ్, చంద్ర, జాఫర్ ఉన్నిసా, దుర్గాప్రసాద్, రెడ్డి, ఇంతియాజ్ జెసిపి వేణు, బాలు,పూలకుంట్ల హరి పాల్గొన్నారు.

## పర్యావరణ సహితంగా గుండ్లముల ఇసుక రీచ్ నిర్వహణ

### రైతుల భూములకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవు

### జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి






సిద్ధవటం మేజర్ న్యూస్ పర్యావరణ సహితంగా గుండ్లముల ఇసుకరీచ్ ప్రభుత్వమే నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. బుధవారం సిద్ధవటం మండలం గుండ్లముల గ్రామంలో నూతనంగా అనుమతి పొందిన ఇసుక రీచ్ పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిద్ధవటం మండలంలోని గుండ్లముల గ్రామంలో సర్వేనెంబర్ 374 నందు పెన్నా నదిలో పది హెక్టార్లలో సంవత్సరానికి లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకం పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తక్కువ ధరకే ఇసుకను అందుబాటులోకి తేవడానికి గుండ్లముల ఇసుక రీచ్‌ను గుర్తించడం జరిగిందన్నారు. గుండ్లమల, మూలపల్లి గ్రామపంచాయతీలకు ఇక్కడి ఇసుక తవ్వకాల్లో నుంచి వచ్చిన వాటాతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ గ్రామ ప్రజలకే ఇసుక రీచ్ లో పనిచేయడానికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇసుక రీచులు వద్ద సీసీ కెమెరాలు, జిపిఎస్ ట్రాన్స్పోర్ట్ విధానాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జీవి వైవిధ్య ప్రమాణాలు, వాయు నాణ్యతకు లోబడే ఇసుక తవ్వకాలు చేపడతామన్నారు. మూలపల్లి, గుండ్లముల లో కొంతమంది రైతులు మా భూములు కోల్పోతామని కలెక్టర్‌కు విన్నవించగా రైతుల భూములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇసుక తవ్వకాలు చేపడతామని భరోసా కల్పించారు. అనంతరం గుండ్లమల గ్రామపంచాయతీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్‌లో ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు చదువుకుంటున్న పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు. పిల్లల పక్కన బెంచ్‌లో కూర్చుని పిల్లలు తెలుగు, ఇంగ్లీష్ చదివే విధానం, మ్యాథ్స్, జనరల్ నాలెడ్జ్ పై కొన్ని ప్రశ్నలు అడిగి వారి విజ్ఞానాన్ని పరీక్షించారు. అస్కూలులో తెలుగు, ఇంగ్లీష్ డిక్షనరీ అందు బాటులో ఉంచాలని అధ్యాపకునికి సూచించారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ అధికారి శ్రీనివాసులు, గనులు భూగర్భ శాఖ ఆర్ఐ. విమలమ్మ, కడప ఆర్డిఓ వెంకటపతి, ఎంఆర్‌వో మురాషవల్లి, ఎస్.వి ఎన్విరో కన్సల్టెంట్ సునీల్‌కుమార్, గనుల శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవాడకు బయలుదేరిన చిట్వేల్ పారిశుద్ధ్య కార్మికులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ని వచ్చిన పెద్ద వివత్తు నుండి కాపాడడానికి చిట్వేలు నుండి ఉన్నతాధికారుల ఆదేశానుసారం.. విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం పారిశుధ్య కార్మికులు, ప్లంబర్స్ ఎలక్ట్రిషి యన్ లను, బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం క్లోరైడ్, మిలాతిన్ పనిముట్లను మన చిట్వేలి గ్రామ పంచాయతీ నుండి పంపడం జరిగినది. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం విప త్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అన్నారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి చిట్వేలు పంచాయతీ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయకులను పూజిద్దాం

### – మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణవేణి పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : వినాయక చవితిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలో మట్టి వినాయకులను ప్రోత్సహించడంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి మాట్లాడుతూ వినాయక చవితికి పూజించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, చెరువులు,నదులు కలుషితమవుతున్నాయని దానిని నివారించడానికి మట్టి విగ్రహాలు కొని లేదా స్వంతంగా చేసి పూజించవచ్చని తెలియజేశారు.ఈ సంస్కృతిని ప్రోత్సహించడానికి విద్యార్థులలో చైతన్యం తీసుకురావడానికి మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎకో ఫ్రెండ్లీ క్లబ్ కన్వీనర్ జి.కుసుమ ప్రియ తెలియజేశారు. మన విద్యాసంస్థలు మత సామరస్యానికి ప్రతీకలని నిరూ పిస్తూ హిందూ యేతరులు కూడా విగ్రహాలు తయారు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సూర్య శేఖర్‌రెడ్డి, సుబ్బారాయుడు, గురు మూర్తి, విష్ణు ప్రియ, నమ్రత, జ్యోతి, మోహన వల్లి, హజీరా ఖానం పాల్గొన్నారు.

## విద్యారంగంలో మహమ్మద్ ఖాన్ సేవలు అమూల్యమైనవి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విద్యారంగంలో వివిధ విభాగాల్లో అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాన్ అందించిన సేవలకు గాను శ్రేష్ట గురు పురస్కారాన్ని అందుకున్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం తిరుపతి పట్టణంలోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ నందు రేవతి ఫౌండేషన్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి ఉప విద్యాధికారి బాలాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని అన్నారు. అనంతరం మహమ్మద్‌ఖాన్‌కు దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి స్వచ్ఛంద సంస్థలు పురస్కారాన్ని అందజేయ డం ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు




సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని ఎగువపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఏకలవ్య ఫౌండేషన్ షిరిడి సాయి ఎలక్ట్రికల్ వారి సహకారంతో విద్యార్థులకు "నీటి సమస్యలు–పరిష్కార మార్గాలు" ఈ అంశంపై వక్తృత్వపు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే చదువుతోపాటు సృజనాత్మక కార్య క్రమాల్లో, సంఘ సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ విద్యా వాహిని కోఆర్డినేటర్ వెంకట సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పుట్టెడు దుఃఖంలోనూ నేత్రదానం చేసిన వారందరు మహానుభావులే

### యం.యల్.సి రామ్ గోపాల్ రెడ్డి - నేత్రదానాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి
### మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ - అంధత్వ నివారణ నేత్రదానం తోనే సాధ్యంలి
### జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ సునీత -నేత్ర దానానికి సకాలంలో స్పందించాలి
### మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి






పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం లోని ఎంపీడీఓ సభా భవనం నందు 39వ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో రామతులశమ్మ నర్సింగ్ హెూమ్ డాక్టర్ రవీంద్ర రెడ్డి తల్లి రామతులశమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన నేత్ర దాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ సునీత, నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్వోత్తం రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయం ఏ వో సురేంద్ర నాథ్,రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మరణించి నేత్రదానం చేసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలోని మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలోనూ మరో ఇద్దరికి వెలుగు ఇచ్చి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యాన్ని ప్రతిఒక్కరు ప్రోత్సహించాలని, ఇంతవరకూ నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం ని అభినందించారు. అనంతరం నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి దృశ్యాలువా లతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నేత్రదానం చేయదలచుకున్న వారు 99665 09364 లేదా 70932 04537లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి ప్రధాన కార్యదర్శి హేమలత, సభ్యులు సూర్య డిజిటల్స్ విజయ, రాఘవేంద్ర రెడ్డి,నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నబీషా ఖాద్రి స్వామి గందోత్సవం

### వందలాదిమంది భక్తులకు అన్నదానం



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్:జమ్మలమడుగు పట్టణంలోని పెన్నానది ఒడ్డున కొలువై గత 237 సంవత్సరాల నుంచి భక్తి తో కొలిచిన భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా విరాజిల్లుతున్న హజరత్ సయ్యద్ షా నబీషా ఖాద్రి (ర. అ) స్వామి వారి గందోత్సవం భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. బుధవారం ముస్లింల కడ బుధవారం సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదు పీఠాధిపతులు సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి, సయ్యద్ షా నూరుల్లా పాషా ఖాద్రి, సయ్యద్ షా ఖాద్రి, సయ్యద్ షా అహ్మద్ పాషా ఖాద్రిల ఆధ్వర్యంలో జామియమసీదు కమిటీ సభ్యులు, వందలాది మంది ముస్లిం సోదర సోదరీమణులు పెన్నానది ఒడ్డున వెలసి ఉన్న నబీష ఖాద్రి స్వామివారికి పవిత్ర గందోత్సవాన్ని జామియా మసీదు నుంచి ఫకీర్ల మేళ తాళాలు, స్వామివారి కీర్తన లతో తీసుకువెళ్లి స్వామి వారి దర్గా వద్ద గొప్పగా ఫకీర్ల మేల నిర్వహించి ప్రత్యేక ఫాతిహా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సలాం పటించి స్వామివారి పవిత్ర మజారుకు ఖరీదైన చాదర్లు, పూల గిలాఫు లతో అలంకరించి పవిత్ర గంధోత్సవం నిర్వహించారు. అనంతరం గురువులు స్వామి వారిపై ప్రత్యేక సలాం పట్టించి కార్యక్రమానికి హాజరైన భక్తాదులు అందరికీ ప్రసాదం (మటన్ బిర్యానీ) పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామి ప్రసాదం స్వీకరించారు.ఈకార్యక్రమంలో గురువులు సయ్యద్ జుబేర్ పాషా ఖాద్రి, మోసిన్ పాషా ఖాద్రీ, ఆసిఫ్ పాషా ఖాద్రి, యాసీన్ పాషా ఖాద్రి, కాజీం భాషా ఖాద్రి, ఆతిఫ్ పాషా ఖాద్రీ, జాహిద్ పాషా ఖాద్రీ, వారి కుటుంబీకులుముస్లిం సోదరసోదరీమణులు, చిన్నారులు వందలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# మొక్కలు పెంచండి - పర్యావరణాన్ని కాపాడండి

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థి ప్రేరణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత మొక్కలు నాటించే కార్యక్రమం జరిగినదని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చెట్లు ప్రకృతిలోనున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయని, వర్షాలు కురవడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధీర, పి.ఆర్.ఒ.డా.సి.బాల నారాయణ, సిప్ కోఆర్డినేటర్ డా.కె.విజయలక్ష్మి, డా.శ్రీనీత, డా.సుగుణమ్మ, డా.రాధిక,శ్రీనివాసులు,అమీన్ పీర,ఆనందరావు,కరీం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# నల్లచెరువుపల్లిలో పోషకాహార మాసోస్తవం

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక నల్లచేరువుపల్లి గ్రామం నందు బుదవారం ఉదయం పోషకాహార మాసోస్తవం కార్యక్రమం ను ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా ఆద్వర్యం లో చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం నందు తక్కువ బరువు ఎత్తు ఉండే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చూసించరు, ఏఎన్ఎం ఆద్వర్యం లో ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగినది,పిల్లలకు పౌష్టిక ఆహారము, గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా కుండా ఐరన్ సిరప్ వాడాలని తెలపడం జరిగినది.

# అట్లూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు పోలీస్ స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీ చేశారు స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు ఎస్.ఐ ను స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారుల నుండి పిటిషన్ తీసుకుని నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్దిష్టమైన అవగాహనను కలిగి ఉండాలన్నారు కొత్తగా స్టేషన్లలో బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ ను ఫిర్యాదు దారుల పిటిషన్ల ను రిజిస్టర్ లో పరిశీలించి ఎలా పరిష్కరించాలో చూడాలని ఆదేశించారు పిటిషనర్‌కు అనుకూలంగా జరిగిందా లేదా అనే విషయాన్ని పరిశీలించాలన్నారు పరిష్కారం అయ్యాయో లేదో అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు పాత నేరస్థులు, సస్పెక్ట్ ల తో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం, డబ్బును ఎలా సంపాదిస్తున్నారో అడిగి తెలుసుకోవాలన్నారు. నేరాల్లో పాల్గొంటున్నారా లేదా అనే సమాచారాన్ని వారితో మాట్లాడి తెలుసుకోవాలని ఆదేశించారు. వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు ఎస్.హెచ్.ఓలు జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన చెక్ లిస్టు మేరకు ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సి.డి ఫైల్ లో ఉంచి దర్యాప్తు ప్రక్రియ సజావుగా జరిగేలా, దర్యాప్తు నైపుణ్యాన్ని పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు నేర సమీక్షా సమావేశంలో, ప్రతి రోజు తాము ఇచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి తెలియజేయాలని ఆదేశించారు ఆదేశాలకు అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వర్తించేలా చూడాలని ఎస్.ఐ ను ఆదేశించారు వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని



ఆదేశించారు స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ఒక రోజు పిటిక్ వర్క్ లో భాగంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి రోజులో సగ భాగం ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరి ష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైనసేవలందించా లని ఆదేశించారు ఆయా గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడే వారిపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి వెంట అదనపు ఎస్.పి జి.వెంకట రాముడు, అట్లూరు ఇంచార్జ్ ఎస్.ఐ కేసిరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నల్లచెరువుపల్లిలో పోషకాహార మాసోస్తవం



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక నల్లచేరువుపల్లి గ్రామం నందు బుదవారం ఉదయం పోషకాహార మాసోస్తవం కార్యక్రమం ను ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా ఆద్వర్యం లో చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం నందు తక్కువ బరువు ఎత్తు ఉండే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చూసించరు, ఏఎన్ఎం ఆద్వర్యం లో ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగినది,పిల్లలకు పౌష్టిక ఆహారము, గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా కుండా ఐరన్ సిరప్ వాడాలని తెలపడం జరిగినది.

# స్వర్గీయ ఉమేష్ చంద్ర నిబద్ధతను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలి

కడప క్రైమ్ మేజర్‌న్యూస్: విధుల పట్ల స్వర్గీయ ఉమేష్ చంద్ర క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం, నిజాయితీ ని స్ఫూర్తిగా తీసుకుని పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. బుధవారం ఉమేష్ చంద్ర వర్ధంతి సందర్భంగా కడప నగరంలో నిర్వహించిన సంస్మరణ సమావేశంలో ఆయన జిల్లా మాట్లాడుతూ ఉమేష్ చంద్ర 1966 సం. మార్చి 29న గుంటూరు జిల్లా పెదపూడిలో చదలవాడ వేణుగోపాలరావు, నయనతార దంపతులకు జన్మించారని, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ లలో గోల్డ్ మెడల్ అందుకుని, 1991 లో ఐ.పి.ఎస్ కు ఎంపికయ్యారన్నారు. కడప జిల్లాలో 1994 లో ఏ.ఎస్.పి గా,1995 లో ఎస్.పి గా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారన్నారు. 'జన జాగృతి' పేరుతో ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలుచేసి పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఆద్యుడు ఉమేష్ చంద్ర అని పేర్కొన్నారు. చదలవాడ ఉమేశ్ చంద్ర సెప్టెంబరు 4, 1999 న మరణించారని జిల్లా ఎస్.పి తెలిపారు. ఉమేష్ చంద్ర భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయాల సాధనకు సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్.పి .హర్షవర్ధన్ రాజు పిలుపునిచ్చారు.

# పకడ్బందీగా గణేష్ ఉత్సవాలు



రాజుపాళెం,మేజర్‌న్యూస్: గ్రామాల్లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ సభా భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ గ్రామస్థాయి అధికారులకు పలుసూచనలు ఇచ్చారు వినాయకుని విగ్రహాల మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపా రు. ముందస్తుగా వినాయక విగ్రహాల ఏర్పాట్లకు నిర్వాకులు ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా పోలీసు, విద్యుత్ శాఖ ఇతర అనుమతులు తీసుకోవాలన్నారు మండపాలకు ఏర్పాటు చేసే సామాగ్రి పటిష్టంగా ఉండాలని లైటింగ్ కోసం ఉపయోగించే వైర్లు నాణ్యతగా ఉండాలన్నారు విగ్రహాలు వద్ద భద్రత నిర్వాహకుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలన్నారు. నిర్దేశించిన ప్రదే శాల్లో వినాయకుని నిమజ్జనం చేయాలన్నారు. నిమజ్జనం కూడా సజావుగా నిర్వహించుకునే దుకు నిర్వాహకులు ఉత్సవ కమిటీలదే బాధ్యతని తెలిపారు గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగే దుకు గ్రామస్థాయి అధికారులు కూడా పర్యవేక్షణ ఉండాలన్నారు ఉత్సవ కమిటీలకు తగు జాగ్ర త్తలు సూచనలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ జాన్సన్ మండల రెవె న్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ పంచాయతి కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడితే భవిష్యత్తు నాశనం

## ఎన్ఎస్ఎస్ అధికారి అనిల్ కుమార్ రెడ్డి




వేంపల్లె, మేజర్‌న్యూస్: డ్రగ్స్ వాడితే భవిష్యత్తు నాశనం కాక తప్పదని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం-9 అధికారి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం ద్వారా సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, భవిష్యత్తును కుంగదీసే డ్రగ్స్ లను పకడ్బందీగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో ఉన్నత విద్య అభ్యసించాలి

## - జూనియర్ కళాశాలల ఆర్జేడీ రవి



వేంపల్లె మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించాలని జూనియర్ కళాశాలల ఆర్జేడీ రవి సూచించారు. బుధవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం దాదాపు రూ. 8 కోట్లు ఖర్చు చేసి అధునాతనమైన భవనాలతో ఉర్దూ జూనియర్ కళాశాలను నిర్మించడమైందన్నారు. అలాగే అన్ని సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలలకు పంపేందుకు కృషి చేయాలన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి నూతన భవనాల్లో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అందుకు తల్లిదండ్రులు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా కేవలం వేంపల్లెలో మాత్రమే అన్ని సదుపాయాలు, సౌకర్యాలతో ఉర్దూ కళాశాల నూతన భవనాలు నిర్మించడమైందని, విద్యార్థులు అందుకు అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తు తరాలకు బాసటగా నిలవాలన్నారు. విద్యార్థులు తమ ఇంటి నుంచి కళాశాల దూరంగా ఉందనే నెపంతో కాకుండా విద్యతోనే మంచి భవిష్యత్తు దాగిందనే భావంతో విద్యను అభ్యసించాలన్నారు. గతంలో లేని విధంగా ఈ ఏడాది నుంచి ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మాజీ ప్రిన్సిపాల్ హబిబుల్లా, మండల ఖాజీ కరీముల్లా, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా దందా



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: నంది మండలం పాపాఘ్ని నది నుండి ఇసుక అక్రమ దందా దారులు రోజురోజుకు పెట్రేగి పోతున్నారు పెండ్లి మరి పోలీసులు ఇసుక అక్రమ రవాణా ధరలపై చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేసిన ఇసుక క్రమ రవాణా దారులు పట్టపగలే ట్రాక్టర్ల ద్వారా తీసుకొని తరలిస్తూ అందుకని సొమ్ము చేసుకుంటున్నారు నంది మండలం పాపఘ్ని నది నుండి ఇసుకను తరలించి గుంత లు చేయడం వలన భూగర్భ జలాలు అడు గంటి పోతాయని దీంతో రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుం దని సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# ప్రతి రైతు ఈ కేవైసీ చేపించుకోవాలి.మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి



వేముల మేజర్‌న్యూస్:వేముల మండలం వ్యాప్తంగా పంట నమోదు చేసుకున్నటువంటి ప్రతి రైతు తపకుండా ఈ కేవైసీ (వేలి ముద్ర) తప్పకుండా చెపించుకోవాల ని వేముల మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి తెలిపారు. బుదవారం ఉదయం వేముల మండలంలోని స్థానిక మీది పెంట్ల ఆర్ ఎస్ లో ఈ కేవైసీ ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేముల మండలం వ్యాప్తంగా 13374 ఎకరాల్లో పంట నమోదు పూర్తి చేశాం అని అన్నారు.పంట నమో దు చేసుకున్న ప్రతి రైతు వారి పరిధిలోని ఆర్ ఎస్ కె లో ఈ కేవైసీ (వెలి ముద్ర) వేయాలని కోరారు.ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 4536 రైతులకు గను 581 రైతులు ఈ కేవైసీ చెపించుకున్నారు అని, రైతులు ఈ కేవైసీ ను బయోమెట్రిక్ ద్వారా లేదా ఓ టీ పి ద్వారా అయిన ఈ కేవైసీ చెపించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మీది పెంట్ల ఆర్ ఎస్ కె అసిస్టెంట్ సంతోష్ నాయక్, రైతులు ఉన్నారు.

# కడప రూరల్ ఇన్స్పెక్టర్గా చల్లని దొర బాధ్యతలు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: కడప రూరల్ ఇన్స్పెక్టర్గా, డి చల్లని దొర బుధవారం పెండ్లిమరి సిఐ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు ఆయనకు స్థానిక ఎస్సై మధుసూదన్ రెడ్డి పుష్పగుచ్చాన్నిఅందజేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపడతామన్నారు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ముందుకు వెళ్తామని డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘ ఒటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

## ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్



ముద్దనూరు మేజర్‌న్యూస్: ప్రస్తుత సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముద్దనూరు ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు. ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని డాక్టర్ ట్రీట్మెంట్ పొందాలని ఆయన వివరించారు. ప్రస్తుత సీజన్లో వైరల్ ఫీవర్లతోపాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విరోచనాలు సోకే అవకాశం ఉందని, వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలని, దోమతెరలను కచ్చితంగా వాడాలని తెలిపారు. ఈ సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలను తీసుకునేందుకు సిహెచ్ వోలు, ఏఎన్ఎంలు ఫీవర్ సర్వేను చేయడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండేందుకు వారికి తగు చూచనలు, సలహాలను అందిస్తున్నట్లు తెలిపారు. జ్వరాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రక్త పరీక్షలను చేయించుకొని, వైద్య సేవలను పొందాలని తెలిపారు.

## రాజంపేటలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం




రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట లోని న్యూ ఆంధ్ర కళ్యాణ మండపంలో బిజెపి సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీజేపీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని బిజెపి రాష్ట్రంలో సొంతంగా అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మొత్తం ధర్మాన్ని అనుసరిస్తూ మన పార్టీ బలోపేతా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీకి గతంలో 18 కోట్ల సభ్యత్వంతో ఉన్నదని నేడు 30 కోట్ల లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ప్రతి బూతు నుండి అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వం నమోదు చేయాలని దీనికి పార్టీ సీనియర్ నాయకుల నుండి గ్రామస్థాయి కార్యకర్త వరకు అందరూ కలిసి కట్టుగా పనిచేసినప్పుడే సాధ్యమవుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో సభ్యత్వ కన్వీనర్ గోపాల్ రెడ్డి, పనతల సురేష్ ,చంద్రారెడ్డి, ఓసూరి కిరణ్, మాదాసు లోకేష్, షబ్బీర్ అహ్మద్, నాగేశ్వరరావు, కృష్ణ యాదవ్, పొనగాని పాపయ్య, పి సూర్యచంద్ర, పి రమణ, తోట నగేష్, తదితర కార్యకర్తలు జిల్లా నలుమూలన నుంచి వచ్చిన మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడానికి నడుం బిగిద్దాం

### - తనవంతుగా రూ.2 లక్షల ఆర్థిక సాయం

### - మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలతో సర్వం కోల్పోయిన బాధితు లను ఉదారంగా ఆదుకుందామని, తనవంతు సాయంగా రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గతంలో ఎన్నడూ లేనివిధంగా కురిసిన అతి భారీవర్షాలు ఏపీపై పెనుప్రభావం చూపాయన్నారు.కోస్తాలోని పలు జిల్లాల్లో అనేక గ్రామాలు నీట మునిగి,వేలాదిమంది ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయా రన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నిరంతరం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలు చేపట్టి బాధితులకు భరోసానిస్తున్నారన్నారు.వారి స్ఫూర్తితో మదనపల్లి నియోజకవర్గం నుండి విరాళాల సేకరించి బాధితులకు అండగా నిలుస్తా మన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై బురదజల్లు తున్నారని,ఇది సమంజసం కాదన్నారు. ప్రభుత్వానికి తగు సలహాలు, సూచనలు ఇచ్చి బాధితులకు అండగా నిలవాలని హితవు పలికారు.వైకాపా పాలనలో ఆయన ఏనాడు తాడేపల్లి ప్యాలెస్ వదిలి రాలేదని,విజయవాడ నగరంలో ఎక్కడా కనీస సౌకర్యాలు కల్పించలేదని విమర్శించారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటనను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.కబ్జాలు ఆక్రమణలు ఎవరు చేశారో అనే దానికి 2024 ఎన్నికల ఫలితాలు నిదర్శనమని ఆయన చెప్పుకొచ్చారు.ఇది విమర్శలు చేసుకునే సమయం కాదని,వరదలతో సర్వం కోల్పోయిన వారికి రాజకీయాలకు అతీతంగా ఆపన్న హస్తం అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, రాటకొండ గుర్రప్ప నాయుడు, నవీన్ చౌదరి,నాగూర్ వలి, షంషీర్, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, తమ్మిశెట్టి రామకృష్ణ,కంచర్ల మల్లికార్జున నాయుడు,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,రామిశెట్టి (కమలామర్రి) కృష్ణ,కత్తి లక్షమన్న,జెసిబి వేణు,జెసిబి మధుసూదన్ రెడ్డి,విజయమ్మ,జీవి నాయుడు,బీదం గురునాథ్ యాదవ్,ప్రభాకర్,రెడ్డి రాయల్స్,అన్వర్ బాషా,మడితం రమణ,ఎంపిటిసీ దేవేంద్ర పాల్గొన్నారు

## ట్రైన్లు ఆపాలని జర్నలిస్టులు వినతి



రాజంపేట,మేజర్ న్యూస్ పురాతన డివిజన్ కేంద్రమైన రాజంపేటలో అన్ని ట్రైన్లు ఆపాలని కోరుతూ రాజంపేట జర్నలిస్టులు బిజెపి నేతలకు వినతి పత్రం అందజేశారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి రాజం పేట పార్లమెంటు అధ్యక్షుడు సాయి లోకేష్ ను రాజంపేటలోని వారి కార్యా లయంలో కలిసి వినతిపత్రం అంద జేశారు. కమర్శి యల్గా ఆలోచించకుండా రాజంపేట గుండా వెళ్లే అన్ని రైళ్లను ఆపాలని కోరారు. ఈ ప్రాంతం గుండా వెళ్లే అన్ని రైళ్ల ద్వారా రైల్వే శాఖకు విపరీతమైన ఆదాయం వస్తోందని వారు తెలిపారు. కమర్షియల్గా ఆలోచిం చకుండా రాజంపేట వాసులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

## పొలంబడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పిలుపు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే పొలంబడి కార్య క్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా వ్యవ సాయ అధికారి చంద్రనాయక్ పేర్కొ న్నారు. బుధవారం మదనపల్లి మండలం కోళ్లబైలు గ్రామం, మేకలవారి పల్లిలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చంద్ర నాయక్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.మెరుగైన వ్యవసాయ పద్ధతులు ద్వారా పండించిన వేరుశనగ పంటను ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ చేయించడం జరుగుతుందని,ఈ సర్టిఫికేషన్ పొందిన పంటకు అధిక ధర చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఈ పంటను మదనపల్లిలో మర్యాద రామన్న పట్నం ఎఫ్.పి.ఓ ద్వారా కొనుగోలు చేయడం జరుగు తుందని చెప్పారు.కావున రైతులందరు కూడా వ్యవసాయ శాఖ ద్వారా మెరుగైన వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని పాటించి అధిక దిగుబడులను సాధించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్,జిల్లా టెక్నికల్ ఏవోలు వెంకట మోహన్,రమేష్ రాజు, మదనపల్లి రైతు సేవా కేంద్రం సిబ్బంది,మదనపల్లి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,మర్యాద రామన్నపట్నం అమరేంద్ర మరియు రైతులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలు తగ్గించాలి : సిపిఐ డిమాండ్



కె.వి.పల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ ఆధ్వ ర్యంలో స్థానిక తాసిల్దార్ క్రాంతి కుమార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియో జకవర్గ సిపిఐ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంట నూనె, గ్యాస్, కందిపప్పు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రస్తుత ప్రభుత్వమైన వీటి ధరలు తగ్గించాలని వారు కోరారు. రోజు కూలీలు రోజంతా కష్టపడి పని చేస్తే వారికి వచ్చేది కేవలం 200 రూపాయలు మాత్రమేనని అలాంటివారు సరైన ఆహారం తినలేక పోతున్నారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వృద్ధాప్య ,వితంతు, వికలాంగు, డప్పు కళాకారుల పెన్షన్లు మంజూరు చేయా లనితాసిల్దార్ని కోరారు సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ క్రాంతికుమార్ అర్జీని ఉన్నతాధికారులకు పంపిస్తా మని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు శ్రీనివాసులు, డప్పు కళాకారులు, చిన్న రెడ్డప్ప, రమణ, బయన్న పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మానము



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లె మండలం పెద్ద మాదిగ పల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయు రాలుగా పనిచేసే ఆగస్టు 31వ తేదీన స్వచ్ఛంద పదవీ విరమణ గావించిన జి వీర నాగ మ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం సుండుపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు విజయన్న ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు ఎంఈఓ1 బి వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ 35 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో చాలా బాధ్య తా యుతంగా పనిచేసే విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన వీర నాగమ్మ ఎందరో ఉపాధ్యాయులకు ఆదర్శ ప్రాయులు అన్నారు. కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షులు రవీంద్ర నాథ్ రెడ్డి పిఆర్టియు అధ్యక్షులు నాగ రాజు నాయక్ ఆర్జెయుపి సిద్దు నాయక్ యుటిఎఫ్ నాయకులు నరేంద్రరాజు పాఠ శాల ఉపాధ్యాయులు మురళీధర్ రాజు, శాంతి ఉపాధ్యాయులు హరికుమార్, అశోక్ రాజు ఆంజనేయులు కాం ప్లెక్స్ ఉపాధ్యాయుల సిఆర్పి గంగయ్య పాఠ శాల కమిటీ చైర్మన్ పాల్గొన్నారు

## ఇ క్రాపింగ్‌ను పరిశీలించిన డిఏఓ



కురబలకోట మేజర్ న్యూస్ : కురబలకోట మండలంలో పంటల ఇ క్రాపింగ్ విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పరిశీలించారు. బుధవారం కురేబాలకోట మండలం కడప క్రాస్ వద్ద మండలవ్యవసాయ అధి కారులు నిర్వహిస్తున్న పంటల ఇ క్రాప్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన రైతులతో మాట్లాడుతూ పంట సాగుచేసిన ప్రతి రైతూ ఇ క్రాప్ చేఇంచు కోవాలన్నారు. అలా చేసుకున్నప్పుడే ప్రకృ తి వైపరీత్యాలతో పంటలకు నష్టం జరిగి నప్పుడు ప్రభుత్వం అందించే ఏ పథక మైనా దానికి వర్తించగలదన్నారు. లేని యడల పంటలు నష్టపోయిన రాతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహ కారాలు అందవని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏ.డి.ఏ శివశంకర్, మం డల వ్యవసాయాధికారి రాధ పాల్గొన్నారు.

## మండల సమావేశము వాయిదా



తంబళ్లపల్లి మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండలంలో నేడు జరగవలసి మండ ల సమా వేశం వాయిదా వేయడం జరిగిందని ఎంపి డిఓ సురేంద్రనాథ్ తెలిపారు. విజయ వాడ వరదలా కారణంగా కోట శాంతి భద్రతల దృష్ట్యా పోలీ సులు బందో బస్తూ వెళ్లడంపై సమావేశం వాయిదా వేయడం జరిగిందన్నారు, తదు పరి తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు

### స్వామి వారి పరకామణి




చక్రాయపేట, మేజర్‌న్యూస్ : రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారి హుండీల లెక్కింపు పరకామణి కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో 55 రోజులకుగాను స్వామి వారి హుండీలు లెక్కించగా రూ.36,48,364 నగదు, 17 మిల్లీ గ్రాముల బంగారు, 2కేజీల వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.63,317, భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు, దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతా ధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ సూపరింటెండెంట్ శ్రీమతి రమణమ్మ, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి,రాజా స్వామీ, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ సిబ్బంది,ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది,మారేళ్లమడక వీఆర్వో, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### టెన్నికాయిట్ ఎంపిక పోటీల్లో పాల్గొన్న ఎంపిడిఓ క్రీడాకారులు తమ ప్రతిభను చాటి చెప్పాలి



వేంపల్లె మేజర్‌న్యూస్: జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలని వేంపల్లె మండల అభివృద్ధి అధికారిణి దివిజ సంపతి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో టెన్నికాయిట్ జిల్లా జట్లు ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె టెన్నికాయిట్ క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళ్లాలని, అప్పుడే అనుకున్న విజయాన్ని సాధించవచ్చన్నారు. అలాగే క్రీడలతో క్రమశిక్షణ, మంచి ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఎదైనా సాధించాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉంటుందని.. అందుకు తగిన కఠోర సాధన చేస్తే తప్పక అనుకున్న స్థాయికి చేరుకోగలమని వెల్లడించారు. ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను చాటి చెప్పాలని, దేశానికి, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. అలాగే టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు ఎస్బి రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 16 వరకు శ్రీకాకుళం జిల్లా, వజ్రపు కొత్తూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో, ఎంపికైన వారు జిల్లా తరుపున పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ స్టాలిన్ ఐజాక్, హెచ్ఎం శివమునెమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాజశేఖర్, ఫ్రాన్సిస్ రవికుమార్, జయప్రద, పిఇటిలు విజయభారతి, ప్రభావతి, స్కూల్ కమిటీ ఛైర్మన్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్టు




చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని రామనపల్లి హరిజనవాడ గ్రామ సమీపంలోని కంపచెట్లల్లో (మంగతాయి) అనే జూదం ఆడుతున్న 11 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్టు సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. విశ్వసనియ సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి జూదరులను పట్టు కుని వారి వద్ద నుంచి రూ.3500 నగదుతో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వారి పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.




# పేదల బియ్యం పక్క దారి

### 110 బ్యాగుల బియ్యం మాయం - విచారణ జరిపి న్యాయం చేయాలి

### తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టిందని విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవా లని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి తెలిపారు బుధవారం స్థానిక తహసిల్దార్ శివరామిరెడ్డి కి సమస్యపై ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబటూరు గ్రామపంచాయతీలో పేదలు అందించాల్సిన రేషన్ బియ్యం నిత్యవసర సరుకులు ప్రజలకు అందడం లేదన్నారు2019 ఈ సమస్య ఉందని అనేక దపాలుగా రెవెన్యూ అధికారులకు తెలుపుకున్న ఫలితం లేదన్నారు ఆ విషయమై ఆర్ఐ ని వివరణ అడిగేందుకు తాసిల్దార్ ఆఫీస్ కు రాగ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నరన్నారు దాదాపు 110 బ్యాగులు బియ్యం స్టాక్ లేవని అవి ఎక్కడికి పోయాయో అధికారులు తెలపాలన్నారు గత ఐదు సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో డీలర్ లేడని వీఆర్ఏ రేషన్ సరుకులు పంచుతూ ఉండేవాడని గత మూడు నెలల క్రితం అతను చనిపోయాడని అదే కొరత చూపిస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల కు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడికి వెళ్లాయో విచారించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు రేషన్ బియ్యాన్ని అమ్ముకున్నట్లు ఉన్నారని తెలిపారు ఎన్ని దపాలుగా సమస్యపై అధికారులకు తెలిపిన మాకెందుకులేని అవి ప్రజల బియ్యం కదా అని కలయాపన చేస్తున్నారని తెలిపారు ఇందులో ఆర్ ఐ కి పూర్తి బాధ్యత ఉందని దానిమీద అవగాహన ఆయనకు మాత్రమే ఉందని ఆయన ఈ విషయమై సమాధానం చెప్పాలన్నారు ఈ అవినీతిలో ఆయనకు కూడా భాగం ఉందని అందుకే ఆయన స్పందించలేదని ఇవి పేదల బియ్యమని పేదలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని న్యాయం చేయాలన్నారు ఈరోజు కొత్తగా వచ్చిన తాసిల్దార్ కూడా సమస్య చెప్పామని ఆయన విచారించి న్యాయం చేస్తానని తెలిపారనారు వచ్చే నెల అయిన ప్రజలందరికీ నిత్యావసరకులు అదే విధంగా అధికారులు చూడాలన్నారు ఆ పంచాయతీకి రేషన్ షాపుకు ఈనెల కు సంబంధించి 180 బ్యాగులు రావలసిందిగా కేవలం 70 బ్యాగులు మాత్రమే వచ్చాయని ఆ 70 బ్యాగులో ఉన్న బియ్యం ఎంతమందికి పంచాలని అధికారులను ప్రశ్నిస్తే మిగులు బియ్యం మీ వద్దే ఉన్నాయని సమాధానం చెబుతున్నారని ఇది ఎంతవరకు న్యాయం అన్నారు ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

### విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటాం తాసిల్దార్ శివరామిరెడ్డి

ఈ విషయంపై తాసిల్దార్ శివరామీ రెడ్డిని వివరణ కోరగా సంబటూరు గ్రామంలో 110 బ్యాగులు బియ్యం తక్కువగా ఉన్నాయని సమాచారం వచ్చిందని రేషన్ బియ్యం ప్రజలకు పంచడం లేదని విచారించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారని తెలిపారు ఆ ప్రాంతంలో రెగ్యులర్ డీలర్ లేకపోవడ%శీ% వీఆర్ఏ పంచడం ద్వారానే ఈ సమస్య వచ్చిందన్నారు గతలో రేషన్ బియ్యం పంచిన వీఆర్ఏ మూడు నెలల క్రితం చని పోయాడని ప్రస్తుతం ఇన్చార్జి విఆర్ఏ రేషన్ పంచుతున్నారని దానిపైన ఎంక్వైరీ చేయిస్తామన్నారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రేషన్ సరుకులు అందే విధంగా చూస్తామన్నారు ఇక్కడే కాకుండా మండల పరిధిలో ఎక్కడ గాని పేద ప్రజలకు సంబంధించిన రేషన్ బియ్యం లో అవినీతి జరగకుండా బాధ్యతగా పనిచేయాలని తెలిపారు ఒకవేళ అవినీతి జరిగినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఏ స్థాయిలో తప్పు జరిగింది అనే దానిపై విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.

## తొండూరు ఎస్సైని కలిసిన స్టూడెంట్ ప్రొడక్షన్ ఫోర్స్ అధ్యక్షులు పైడిపల్లి కిషోర్



తొండూరు మేజర్‌న్యూస్ : తొండూరు మండలం నందు నూతనంగా ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న పెద్ద ఓబన్న ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువా స్వీట్లతో సత్కరించడం అయినది. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఇండియన్ పెట్రోల్ బంక్ ఓనర్ కిరణ్ కుమార్ , భాషా , చిన్న మునిగాళ్ళ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## హిమోగ్లోబిన్, రక్త వర్గంపై అవగాహన కార్యక్రమం



పులివెందుల మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ మరియు టు,ఎంబిఆర్ ట్రస్ట్ డయాగ్నస్టిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ మరియు రక్త వర్గము గుర్తింపు పరీక్షలను కళాశాలలోని విద్యార్థినులకు నిర్వహించడం జరిగినది. బ్లడ్ గ్రూప్ తెలిస్తే రక్తదానం, అవయవదానం చేయవచ్చు మరియు అనారోగ్య సమస్యలను కూడా తెలుసుకొనవచ్చు. హిమోగ్లోబిన్ శాతం తగినంత లేకపోతే రక్తహీనతతో బాధపడుతున్నట్లు అంచనా వేయవచ్చు. అందువలన రక్తం లో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకొనుటకు ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలైన మాంసము,చేపలు, ఆకుకూరలు, ఎండు ఫలాలు, పండ్లు, కాయకూరలు తగినంత మోతాదులో తీసుకొనుట ద్వారా ఐరన్ శాతాన్ని పెంచుకోవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్. డాక్టర్. బి .శ్రీనివాసులు. వైస్ ప్రిన్సిపల్ ఎల్ .సుధీర, డాక్టర్ .సి. బాలనారాయణ, డాక్టర్.యు. శ్రీనిత, ఎన్ శ్రీనివాసులరెడ్డి, ఎం. వి. ఆర్ ట్రస్ట్ డయాగ్నస్టిక్ సిబ్బంది సి నరేష్, కె.గంగాధర్, జి.నరేష్ కుమార్,పి .మహేంద్ర, డాక్టర్ .కె.విజయలక్ష్మి డాక్టర్ .యస్.సుగుణమ్మ, రాధిక ,రెడ్డమ్మ, ప్రవళిక మరియు ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సత్యా అంటే అందరికీ సంతోషం

### ఎం.డి జాన్సన్ అసారియా



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: సత్యా అంటే సంతోషమని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని సత్యా షాపింగ్ మాల్ ఎం డి జాన్సన్ అసారియా అన్నారు బుధవారం స్థానిక ఎర్రముక్కపల్లెలోని పెట్రోల్ బంక్ పక్కన చర్చి పాస్టర్ చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభించారు ఈ ఎం డి మాట్లాడుతూ వ్యాపారం కంటే యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మా వద్ద హోం నీడ్స్ సరసమైన ధరలకు లభిస్తాయని చెప్పారు ప్రతి వస్తువు పై తగ్గింపు ధర ఉంటుందని చెప్పారు నేడు కడప నగరంలో ఏర్పాటు చేయడం తమకు గర్వంగా ఉందని చెప్పారు నగర ప్రజలు ఒక సారి తమ షాపును సందర్శించి తమ ఉపయోగ పడే వస్తువును కొనుగోలు చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సెంథిల్ కుమార్ , మేనేజర్ వాసు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరంగ నాథుని నూలు పూజ ఉత్సవాలు ఆరంభం



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాలు ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యవర్గం ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 14వ తేదీన శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. అలాగే అన్నదాన ప్రసాద నిర్వహణ కూడా ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని చల్లా వంశీయులు నిర్వహిస్తారు. 8వ తేదీన స్వామివారికి ఉదయం నుంచి 16వ తేదీ వరకు వివిధ అభిషేకాలు, వివిధ వాహన సేవలు ఉంటాయి. 8వ తేదీన హనుమద్వాహన సేవ 9న సింహ వాహనం 10 గరుడ వాహనం 11న శేష వాహనం 12న చంద్రప్రభ వాహనం 13న అశ్వ వాహనం 14 గజవాహనం 15 హనుమద్వాహనం 16 హంస వాహన సేవలు ఉంటాయి. ఉదయం అభిషేక కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం స్వామివారి అలంకరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# విభజన చట్టాన్ని అమలు చేసి ఉపాధి కల్పించాలి

### సిపిఎం జమ్మలమడుగు ఇన్చార్జి మనోహర్




జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్ విభజన చట్టంలో ఉన్న అంశాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు ఉపాధి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఎం పార్టీ జమ్మలమడుగు ఇన్చార్జి బెల్లం మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు సిపిఎం పార్టీ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మీడియాతో మనోహర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కిందట విభజన చట్టంలో కడప జిల్లా జమ్మలమడుగు పట్టణం నందు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి అనువైన స్థలమని చెప్పి ఇంతవరకు అమలు కాలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఒకప్పుడు విశాఖపట్నంలో తొండలు కూడా గుడ్డు పెట్టని ప్రదేశమని అలాంటిది స్టీల్ ప్లాంట్ ఏర్పాటు తర్వాత ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా లక్షకు పైగా ఉపాధి పొందుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం ఆయన మరణానంతరం అది మరుగున పడటం జరిగిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ఇప్పటి ముఖ్యమంత్రి నాడు కంబాలదిన్నెలో స్టీల్ ప్లాంట్ కోసం శంకుస్థాపన చేసి ఎలక్షన్లో ఓడిపోవడం అదే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి గెలవడం సున్నపురాళ్లపల్లెలో ఒకసారి శంకుస్థాపన మరోసారి భూమి పూజ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కడప జిల్లా ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. అలాగే గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరారు. జమ్మలమడుగు నియోజవర్గంలో సిమెంటు పరిశ్రమలు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. రాజోలి బాధితులకు పరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు. పేదరికంలో ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించే ఏకైక మార్గం పరిశ్రమల నిర్మాణమేనని స్పష్టం చేశారు. వరద బాధితులను ఆదుకోవాలని తెలిపారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, సిపిఎం కమిటీ సభ్యులు విజయ్, వినయ్ కుమార్, ఆదాము, రాజు, నరేంద్ర, హుస్సేన్ వల్లి,, తదితరులు పాల్గొన్నారు.

# కరుణ మూర్తి ఆరోగ్యమాత

### ఫాదర్ జనార్ధన్, ఫాదర్ సుధాకర్



కడప కల్చరల్ మేజర్ న్యూస్ : ప్రేమ జాలి దయ కరుణ గల సహాయ మాత ఆరోగ్య మాత అని ఫాదర్లు జనార్ధన్, సుధాకర్ లు అన్నారు ఆరోగ్య మాత ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏడవ రోజు ఫాదర్ జనార్ధన్ దివ్య బలి పూజ చేశారు ఫాదర్ సుధాకర్ మరియ మాత సందేశాన్ని అందించారు మాతను ఆరాధించే వారు సద్గుణాలన్నీ కలిగి ఉంటారని చెప్పారు అంతే కాకుండా, సమాజ సేవలో ముందు ఉంటారని చెప్పారు మరియతల్లికి బాల్యం నుంచే, ప్రేమ జాలి దయ కరుణ సేవ సహాయ సద్గుణాలు కలిగి ఉన్నారని, అందుకే ఆమెను దయగల మాత, సహాయ మాత, రక్షణ మాత, నిర్మలమైన మాత అని ఘన కీర్తితో కొనియాడుతున్నారని తెలిపారు. మరియ తల్లి స్ఫూర్తితో క్రైస్తవ్యం ప్రేమ సేవ సహాయం వైపు అడుగులు వేస్తుందని, అందులో భాగంగానే కడపలోని కరుణాలయం నందు పేద పిల్లలను హక్కున చేర్చుకొని వారికి ఆలన పాలన, విద్య బుద్ధులు నేర్పి సమాజానికి ఉన్నతమైన, ఉత్తమమైన పౌరులు గా అందిస్తున్నామని వివరించారు పూజ అనంతరం విశ్వాసులందరికీ ప్రేమ విందును అందించారు.ఈ కార్యక్రమంలో, పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండి ప్రసాదరావు, బిషప్ సెక్రటరీ ఫాదర్ లూర్దురాజు, ఫాదర్ బాలశౌరి ఫాదర్ విజయ రావు, సహాయ డైరెక్టర్ పిల్లి మహేష్, ఫాదర్లు మరియన్న, చైతన్య,ఆరోగ్య మాత మదర్ జనరల్ సుపీరియర్ మదర్ సెల్వి రాయపన్, వారి బృందం, ఆరోగ్యమాత, జేయం జె, క్రీస్తు జ్యోతి సిస్టర్స్ చర్చి పెద్దలు ఎన్ ఆర్ మోహన్, విక్టర్, రాజన్, డేవిడ్, జయరాజు, సెబాస్టియన్ యూత్ కమిటీ సభ్యులు, విన్సెంట్ ది పాల్, మరియదళం, మౌలిక సంఘం, శాంతి సేవా సొసైటీ సభ్యులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**- గుంతలను తలపిస్తున్న అంతర్గత రోడ్లు - సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజల ఆందోళన - పట్టించుకోని అధికారులు**



తొండూరు మేజర్‌న్యూస్: పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడపడితే అక్కడ మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు కాలువలు పూర్తిగా నిండి పోవడంతో ఇళ్లల్లోని నీరు రోడ్లపై నిలిచిపోయి నీటిగుంతలను తలపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పల్లెలవైపు కన్నెత్తి చూడడం లేదు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ,మలేరియా వంటివి వ్యాపిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.మండలంలోని పలుగ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. గ్రామాల నడిమధ్యలో మురికిగుంత ఏర్పడింది. గ్రామంలో మురుగుకాలువలు పూర్తిగా నిండిపోవడంతో ఇళ్లల్లోని నీరు అక్కడకు వచ్చిచేరి మురికి కూపంగా మారి దోమలకు ఆవాసకేంద్రంగా మారాయి. ఇళ్లల్లోని నీటితోపాటు వర్షపునీరు కూడా చేరడంతో దు ర్వాసన వెదజల్లుతోంది. పలుమార్లు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటికీ సమస్యను పరిష్కరించలేదు. గత ఏడాది వర్షాకాల సీజన్‌లో పలు వురు సీజనల్ వ్యాధుల బారినపడి చికిత్స పొందారు. గత అనుభవాన్ని గుర్తుచేసుకుని పారిశుధ్య పనులు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొద్దిపాటి చినుకులు పడినా బురదమయంగా మారుతుంది. తొండూరు మండల గోటూరు పంచాయతీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో సీసీరోడ్డు నిర్మించారు సైడుకాలువలో పూడిక నిండిపోయిన పారిశుధ్యం చేపట్టలేదు. దీంతో గ్రామం మధ్యలో రోడ్డుపైనే నీరు నిలిచి చిన్న పాటి కుంటలా తలపిస్తోంది. వివిధ పనులపై ఆమార్గం గుండా వెళ్ళే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనితోపాటు ఇళ్లమధ్య చేరిన నీరు మురికికుంటలా మారడంతో దుర్గంధం వెదజల్లుతోంది. మండలంలో పలుగ్రామలలో సైడుకాలువలు మురికితో నిండిపోయి చినుకుపడితే చిత్తడిగా మారుతోంది. రెండురోజులుగా కురుస్తున్న చిరుజల్లులతో పాటు ఇళ్లల్లోని నీరు రోడ్డుపైకి చేరింది. గ్రామాల మధ్యలో మురుగు నిలవడంతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయేమోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు అడుగుతీసి అడుగు వేయలేకపోతున్నారు. గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకునివెళ్లినా సరైన స్పందన కనిపించడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు గ్రామాలను సందర్శించి పారిశుధ్య పనులను చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పొలంబడిలో జీవామృతం తయారీ విధానం



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల మండలం ఉలిమెల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతు గోవర్ధన్ రెడ్డి వేరుశనగ పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో జీవామృతం తయారీ చేసి చూపించడం జరిగింది. 200 లీటర్ల డ్రమ్ములో నీళ్లు తీసుకొని 10 కేజీల ఆవు పేడ 10 లీటర్లు మూత్రం రెండు కేజీల నల్ల బెల్లం రెండు కేజీల పప్పు దినుసుల పిండి గుప్పెడు పుట్ట మట్టి వాటిని ఆ డ్రమ్ములు కలపడం జరిగింది ఆ విధంగా మూడు రోజులు పొద్దున్నే సాయంత్రం ఒక కర్ర సహాయంతో తుప్పగా నాలుగవ రోజు తయారైన జీవామృతాన్ని డిప్ ద్వారా గాని మొదల దగ్గర అందివ్వడం వలన సూక్ష్మ స్థూల పోషకాలు అభివృద్ధి చెంది పంటలు మంచి దిగుబడి రావడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా పండించుకోవడం వలన మంచి దిగుబడులు వస్తాయి భూమి బాగుపడతాది ఆ ఉత్పత్తులు తినడం వలన ఆరోగ్యం బాగుపడతాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, రవీంద్ర గౌడ్, సుభాన్ బి, రైతులు గోవర్ధన్ రెడ్డి, అంకాల రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విఏ ఏ,ఐసి ఆర్‌పిలు, పాల్గొన్నారు.

# ప్రజా పాలకుడు అంటే చంద్రబాబు

### వరద బాధితులకు సహాయ చర్యలే నిదర్శనం

### ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ బాషా



కమలాపురం మేజర్‌న్యూస్ : ఎంతటి విపత్తు నాయనా ఎదుర్కొని పట్టుదల కృషి చంద్రబాబునాయుడు ఉందని దాని ఫలితమే విజయవాడలో వరదల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం మేనని ముస్లిం మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్ భాష తెలిపారు బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పరిసర ప్రాంతాలలో వచ్చిన భారీ వరదలతో సమస్యలలో చిక్కుకున్న ప్రజలకు సహాయం అందించేదానికి 74 సంవత్సరాల వయ్యసులో కూడా యువకుడి వలె, నీట మునిగిన కాలనీలలో రాత్రి పగలు అనే తేడా లేకుండా అహర్నిశలు ప్రజల మధ్యనే ఉంటే సహాయక చర్యలను పర్యవేశిస్తూ గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు , ప్రజలకు అవసరమైన. పాలు, నీళ్లు, ఆహారం అందిస్తూ, ప్రభుత్వ వ్యవస్థలే కాకుండా, స్వచ్ఛంద సంస్థలు, విజయవాడ దుర్గమ్మ సన్నిధి ద్వారా ఆహారాన్ని తయారీ చేపిస్తూ ప్రజలకి అందిస్తూ ప్రజలకి సేవ చేస్తుంటే ప్రజలకు అండగా ఉన్నారన్నారు కానీ అది ఓరవలేని, జగన్ మోహన్ రెడ్డి , వచ్చి విమర్శలు చెయ్యడం విడ్డురంగా వుందనారు . జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వరదలు, తూఫాన్ వచ్చి ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడుతుంటే ప్యాలెస్ లో కూర్చొని ఎగ్ పఫ్ లు తింటూ చోద్యం చూస్తూ, గ్రౌండ్ లో పని చెయ్యాల్సిన అధికారులను తన ప్యాలెస్‌కు పిలిపించుకొని మాట్లాడిన వ్యక్తి మరియు హెలికాప్టర్ లో తిరుగుతూ, రెడ్ కార్పెట్ ఏర్పాటు చేయించుకొని ప్రజల వద్దకు వచ్చి చూసి చూడనట్టు వ్యవహరించే వ్యక్తి జగన్ అన్నారు బుడమేరు వాగు పైన ఎటువంటి లిఫ్ట్ గేట్లు లేకపోయినా, గేట్లు ఎత్తడం వల్లనే వరదలు వచ్చాయని విమర్శించడం చూస్తుంటే ఆయన ముఖ్యమంత్రిగా వ్యవహరించిన 5 సంవత్సరాలు ప్యాలెసులో అక్రమంగా ప్రజల సొమ్మును ఎలా దోచెయ్యాలి అనేది మాత్రమే ఆలోచిస్తూ దానిని ఆచరణలో పెట్టాడు తప్పితే, అసలు రాష్ట్రములో ఎన్ని సాగు నీటి ప్రాజెక్టులు వున్నాయి, ఎన్ని వాగులు వున్నాయి అనేది కూడా నీకు తెలియకపోవడం శోచనీయమన్నారు . ప్రజల మధ్యన వుంటూ నిద్రాహారాలు మాని పని చేస్తున్న ముఖ్యమంత్రిని, ప్రజల మధ్యనే ప్రతి ఒక్క మంత్రి వుంటూ సహాయక చర్యలను పరిశీలిస్తుంటే, నారా లోకేష్ టెక్నాలజీని ఉపయోగించుకొని బాధిత ప్రాంతాలను పరిశీలిస్తూ ఎప్పటికి అప్పుడు కేంద్ర, రాష్ట్ర అధికారులతో మాట్లాడుతూ పని చేస్తుంటే, ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి సలహా సూచనలు, ని పార్టీ కార్యకర్తలను, నాయకులను ప్రజల మధ్యకి పంపి వారికీ సహాయం చెయ్యాల్సింది పోయి, సిగ్గు లేకుండా ఇప్పుడు వచ్చి నువ్వు విమర్శించడం నీ వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవరాజుపల్లి నాగిరెడ్డి, జిల్లా బీసీ నాయకులు గండి నారాయణ , నియోజకవర్గ నాయకులు గుజ్జుల నారాయణ , జిల్లా రైతు నాయకులు రమణారెడ్డి , మండల రైతు అధ్యక్షులు రవీంద్రారెడ్డి , నేటపల్లి ఎల్లారెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదాన వితరణ



గోపవరం మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ మడకలవారిపల్లె లోసుపరిచితులైన కొండ్రెడ్డి సుబ్బారెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని వెంకట సుబ్బమ్మ పేదలకు అన్నదానం వితరణ చేశారు. సుబ్బారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండు మరియు ఆర్టీవో కార్యాలయం లో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు కొండ్రెడ్డి రామిరెడ్డి, గంగిరెడ్డి జయసుబ్బారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కలసపాడు ప్రధాన రోడ్డు గుంతలు పూడ్చించిన యస్ ఐ చిరంజీవి



కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు బస్టాప్ నుండి గిద్దలూరు మరియు పోరుమామిళ్ళ ప్రధాన రోడ్డులో గత ఏడాది కాలంగా గుంతల మయమైన రోడ్లను ఏ ఒక్కరూ పట్టించుకోకపోగా ప్రజలు ప్రయాణికులు వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్న విషయం మండల వాసులు అందరికీ తెలిసిన విషయమే ఇటీవల నూతనంగా కలసపాడులో బాధ్యతలు చేపట్టిన ఎస్సై చిరంజీవి గారి ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి గిద్దలూరు రోడ్డు మరియు పోరుమామిళ్ల రోడ్డులోని ప్రధాన రోడ్డు గుంతల మయమై అవస్థలు పడుతున్న ప్రజల కష్టాలను బాధలను గుర్తించి స్టానిక ఎస్సై చిరంజీవి ప్రధాన రోడ్ లోని గుంతలు అన్నిటిని పూడిపించి తన సేవా నిరతిని చాటుకున్న విషయం పై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్,బి అధికారులు గాని ప్రభుత్వ అధికారులు గాని పట్టించు కోలేదనీ అవేదన వ్యక్తం చేశారు. మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు పోలీసులు , యస్ ఐ చిరంజీవి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మహిళ పోలీసులు అవేర్నెస్ ప్రోగ్రాం



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపంలో ఉన్న గురుకుల పాఠశాలలో బుధవారం మహిళ పోలీసులు విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాం గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే పర్సనల్ సేఫ్టీ అండ్ సైబర్ క్రైమ్స్ అవగాహన విద్యార్థులకు వివరించారు. అలాగే పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు విద్యార్థులకు మహిళా పోలీసులు వివరించారు. మన ఇంటిని మనం ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో అలాగే పాఠశాల ఆవరణంలో కూడా మన పాఠశాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహిళా పోలీసులు విద్యార్థులకు వివరించారు. అలాగే మహిళా పోలీసులు వారికి గుడ్ టచ్ మరియు బ్యాట్ టచ్ గురించి అవగాహన విద్యార్థులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యజమానుల పేర్లతో ఇంటికి డోర్ నెంబర్లు ఇవ్వండి

### బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీలోని 32వ వార్డు అయిన బ్రాహ్మణపల్లిలో సుమారు 105 కుటుంబాలకు వారి పేర్లతో డోర్ నెంబర్లు ఇవ్వాలని అవార్డు కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రాముడును కోరారు. బుధవారం ఉదయం ఆయన గ్రామంలోని ఇంటి యజమానుల తంఫున ఒక వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు సమర్పించారు . సంవత్సరాలు గడుస్తున్న వార్డులోని కొంతమంది గృహ యజమానులకు వారి పేరుతో పన్నులు కానీ డోర్ నెంబర్లు కానీ లేవని వీటిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను కోరారు. ఆయన స్పందిస్తూ వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి కి హామీ ఇచ్చారు యజమానులు యజమాని పేరుతో డోర్ నెంబర్లు మంజూరు చేస్తామన్నారు.

## కాచిపూడి నాగభూషణం డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఎన్సిసి రోల్మెంట్



గోపవరం మేజర్‌న్యూస్ ఈ రోజు స్థానిక శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీ.జి కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి 2024–25 ఎయిర్ వింగ్ విభాగంలో విద్యార్థిని విద్యార్థులకు ఎన్.సి.సి ఎన్ రోల్ మెంట్ జరిగినది. తిరుపతి ఎన్.సి.సి 11(ఏ) ఎయిర్ స్కన్ (టి) ఎన్.సి.సి బెటాలియన్ నుండి విచ్చేసిన స్గట్ ఏ.ఉపేంద్ర రెడ్డి సిపిల్ హెంరాజ్ సాహు ఆధ్వర్యంలో ఎత్తు, బరువు, కొలతల ప్రామాణికంగా, రన్నింగ్ పరీక్షల ద్వారా 33 మందిని విద్యార్థిని విద్యార్థులును ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి %డ% కరస్పాండెంట్, రాచపూడి వెంకట సాయికృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ చిన్ని సత్యనారాయణ సిటిఓ రఘువీర ఎల్.టి ఓబులేశు, కేడెట్స్ పాల్గొన్నారు.